196) రామక్రియ/రాగమాలిక

ప॥ అందుకల్లా లోనుగాక అట్టె యెచ్చరికతోడ। పొందుగా హరి దలచేపురుషుడే ఘనుడు॥

చ॥ చలములు పుట్టించ సారె మచ్చరము రేచ। కలుగు నానావిధకారణములు।
తలపులు భ్రమయించ తగువేడ్క లొనరించ। పలుమా రెదుట నిల్చు బహురూపాలు॥

****************************************************************************************



****************************************************************************************

చ॥ తగవులు దిద్దించ తగ నలమటబెట్ట। తగులు ననేకబంధములెల్లాను।
పగసాధింపించ నప్పటి నుపాయాలు నేర్ప। నిగిడివచ్చు ననేకనెపములెల్లాను॥

చ॥ తేరకే మేనలయించ దేశమెల్లా నావటించ। పూరకే తోచు ననేకవుద్యోగాలు।
కోరి శ్రీవేంకటేశ్వరు గొలిచి నిశ్చింతుడైతే। ఆరయ మతిలో నిండు నానా దాలు॥